క్లుప్తంగా

12న 2కే రన్

కృష్ణా: మండలంలోని హిందూపూర్ గ్రామ చౌరస్తా నుంచి కృష్ణా పోలీస్ స్టేషన్ వరకు ఈ నెల 12న వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా 2కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ విజయభాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ 2కే రన్‌లో మండల యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సందె రాళ్ల పోటీలు



మక్తల్: పంచదేవ్‌పాడులో మంగళవారం సందె రాళ్ల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కున్సి నర్సిములుకు, రెండో బహుమతి గుడెబల్లూర్ సూరి, మూడో బహుమతి అప్పన్న, నాలుగో బహుమతి వడ్వాట్ సాయిలు లతో పాటూ పలువురికి నగదు రూపంలో అందజేశారు. రాములుగౌడ్, అంజనేయులు, వెంకటేష్, తిరుపతి, నడిపి అంజనేయులు, గడ్డం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెగడ్డతండాలో పశువైద్య శిబిరం

మద్దూరు: మండలంలోని పల్లెగడ్డతాండాల్లో మంగళవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. తాండలో 28 పశువులకు గర్భకోశ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స చేసినట్లు వైద్యాధికారి రాఘువేందర్‌గౌడ్ తెలిపారు. ఈ చికిత్స శిబిరానికి జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌కుమార్ హాజరై రైతులు తప్పని సరిగా పశువులకు పరీక్షలు చేయించాలని సూచించారు. పశువులకు ఎదైనా సమస్య వస్తే అధికారులను సంప్రదించాలన్నారు. అలాగే ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్టు నాయక్, ఎల్‌ఎస్‌ఏ రసూల్, వీఏటీ రాజశేఖర్, గోపాల్‌మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'పై సమీక్ష

మరికల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆస్పత్రిల్లో మంగళవారం కంటి వెలుగుపై వైద్యాధికారులు ఆశ, ఏఎన్‌ఎంలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జ్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎం చేయాల్సిన విధులపై అవగాహన కల్పించారు. గ్రామాల వారీగా నిర్వహించే ఈ కార్యక్రమాని విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సిబ్బంది అరవింద్, బస్వరాజ్, సత్యానారాయణలు పాల్గొన్నారు.

సన్మానం



కోస్గి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985–90 మధ్య పని చేసిన ప్రిన్సిపల్, అధ్యాపకులను మంగళవారం పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగులపల్లి నరేందర్, రమేష్, వెంకటయ్యతోపాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ బృందం దాడులు

నారాయణపేట రూరల్ : ఆపరేషన్ స్మైల్ పోలీసు బృందాలు మంగళవారం నారాయణపేట టౌన్, మరికల్ మండలాల్లో దాడులు నిర్వహించాయి. ఈ సందర్భంగా మెకానిక్ షాప్, హోటళ్లు, వెల్డింగ్ దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు తదితర చోట్ల పనిచేస్తున్న 20మంది బాలకార్మికులను గుర్తించారు. వీరిలో 11బాలురు, 9మంది బాలికలు ఉన్నారు. వెంటనే వారిని నారాయణపేట సీడబ్ల్యూసీ కార్యాలయంలో అప్పగించారు. తదుపరి పిల్లలు, వారి తల్లిదండ్రులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పర్చి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు డీఎస్పీ చెప్పారు. దుకాణ యజమానులను జరిమానా విధిస్తామని చెప్పారు. ఎక్కడైన బాలకార్మికులు కనిపిస్తే డయల్ 100కు కాల్ చేసి తెలియజేయాలన్నారు.

చదువుకుంటేనే బంగారు భవిష్యత్

నర్వ: బడి బయటి, బడి ఈడు పిల్లలను, బడిలో చేర్పించాలని సీఆర్పీ రోజా అన్నారు. మంగళవారం రాంపూర్, కుమార్‌లింగంపల్లిలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. అదేవిధంగా బడిబయటి పిల్లల సర్వే నిర్వహించారు. 5 ఏళ్ళ నుంచి 14 ఏళ్ళ పిల్లలను బడికి తప్పకుండా పంపించాలని చదువుకుంటేనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉస్మాన్‌ఖాధర్, బాల్‌రాజు, ఐఆర్పీ రవికుమార్, సీఆర్పీలు నర్సిములు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపోటములు సహజం

- పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్న యువత, విద్యార్థులు



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ గ్రామంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నవీరయ్య మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృఢత్వం, మానసిక ప్రశాంతతను అందిస్తాయన్నారు. ఎంపీడీఓ రాజు, సూపరింటెండెంట్ శోభారాణి, సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ అనసూయ, కార్యదర్శి చాణిక్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ వేపూరిరాములు పాల్గొన్నారు.



దామరగిద్దలో వాలీబాల్ విజేతలతో సీఐ, ఎస్‌ఐ

దామరగిద్ద: యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సీఐ రవిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌ఐ శ్రీనివాస్‌రావ్ సమక్షంలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాస్, పీఈటీలు పాల్గొన్నారు.

మాగనూర్: క్రీడలతో మానసికంగా దృఢంగా ఉంటామని మాగనూర్ జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. సర్పంచ్ రాజు, ఎస్‌ఐ నరేందర్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆటలు, ఉద్యోగం, సంపాదనపై దృష్టి పెడితే వారితో పాటు వారి కుటుంబం కూడా అభివృద్ధిలోకి వస్తుందని ఎస్‌ఐ రమేష్ అన్నారు. మంగళవారం డీసీసీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్‌ముజీబ్, జాజిమి వీరభద్రప్ప, నారాయణరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.



కోటకొండలో బహుమతులు అందుకుంటున్న విజేతలు



ధన్వాడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ రమేష్

'ఆరోపణలు సరికావు '

మరికల్: ఎమ్మెల్యేపై బీఎస్పీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు సరికావని బీఆర్‌ఎస్ జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గండి బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితబంధు విషయంలో బీఎస్పీ నాయకులు చేసిన ఆరోపణలు నిరుపించకుంటే ప్రజలు వారిని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఓర్వలేకనే ఆరోపణాలు చేస్తున్నారన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ శివకుమార్, బాలకిష్ట, నర్సింహులు, కమల్, సత్తయ్య, బాలయ్య, కతలయ్య, కొండన్న పాల్గొన్నారు.

బీరప్ప ఆలయంలో పూజలు

మక్తల్: జక్లేర్‌లోని బీరప్ప ఆలయంలో ఉత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. బుధవారం ఎల్లమ్మ బండారుతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పూజారి మల్లేష్, బాల్‌రాజ్, వెంకటప్ప, అజయ్, సిదిలింగప్ప, పెద్దమల్లేస్, నర్సిములు, రాంలింగప్ప తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తాం



ఊట్కూరులో ఖబ్రస్తాన్‌ను పరిశీలిస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

ఊట్కూరు: మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తామని వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూరులో మైనార్టీ ఖబ్రస్తాన్ ప్రాంతాన్ని వలంటీర్లతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా పెద్దపీర్ల గడ్డ, రోశనలి దర్గా తదితర ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. స్మశాన వాటిక పలు పనులకు సహకారం అందిస్తానని తెలిపారు. నాయకులు దారెహమాన్, మైబూబ్, మహమ్మద్ యాసుఫ్, అబ్దుల్‌రషీద్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని గురవలింగంపల్లి గ్రామంలో మహబూన్ సుభానీ ఉర్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీజేఆర్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి మంగళవారం దర్గాను దర్శించుకున్నారు. ఆయనకు గ్రామస్తులు ర్యాలీ నిర్వహించి ఘనస్వాగతం పలికారు.

కుష్టుపై ఇంటింటి సర్వే చేయిస్తాం



మక్తల్‌లో ఆశకార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర బృందం

మక్తల్: గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కుష్టు ఉన్న రోగుల గురించి సర్వే చేయిస్తామని , గుర్తించిన వారికి ప్రత్యేకంగా చికిత్సలు అందిస్తామని డీపీఎంఓ డాక్టర్ వెంకటేశ్వర చారీ అన్నారు. మంగళవారం మక్తల్ మండలం కర్ని పీహెచ్‌సీకి వైద్యబృందం వచ్చింది. ఆయా ఆస్పత్రుల్లో దాదాపు 39 మందిని గుర్తించి వారికి పరీక్షలు చేయించి మందులను అందజేశారు. ఏపీఎంఓ శ్రీనివాస్‌రెడ్డి, నర్సిములు, తిరుపతి, భద్రయ్య పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : సమాజంలో కుష్టువ్యాధిని పూర్తిగా రూపుమాపేందుకు కృషిచేద్దామని డీపీఎంఓ వెంకటేశ్వరా చారీ అన్నారు. కుష్టువ్యాధి నిర్మూలనకై ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బృందం మండలంలోని కోటకొండ పీహెచ్‌సీని మంగళవారం విజిట్ చేశారు. గత 14 రోజులుగా చేస్తున్న సర్వేలో మొత్తం 165 అనుమానిత కేసులు గుర్తించామని, వీరిలో ఐదు లెప్రసీ కేసులు ఉన్నాయన్నారు. వీరికి ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు. అంతకు ముందు పీహెచ్‌సీ రికార్డులు పరిశీలించారు. సమావేశంలో ఏపీఎంఓ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భద్రప్ప, డాక్టర్ నందిని, ఎంపీహెచ్‌ఈఓ అశోక్ రాజ్, సూపర్‌వైజర్ నాగరాజు, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఒకే వ్యక్తికి రెండు పింఛన్లు

మరికల్: అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒకే వ్యక్తికి రెండు ఆసరా పింఛన్లు వస్తున్న విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. అప్పంపల్లికి చెందిన చిన్న వెంకటన్న 2017 నుంచి ఆసరా ఫించన్, సదరం సర్టిఫికేట్ పొంది దివ్యాంగుల కోటకింద మరో పింఛన్ మంజూరైంది. పాత పింఛన్‌ను పోస్టాఫీస్‌లో తీసుకుంటూ, దివ్యాంగుల పింఛన్‌ను కార్యదర్శి వేలిముద్ర సహాయంతో నాలుగు నెలల పాటు తీసుకున్నాడు. ఈ విషయాన్ని కొందరు గ్రామ యువకులు గుర్తించి ఎంపీడీఓ యశోదమ్మ, కార్యదర్శి హరికృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గుర్తించి దివ్యాంగుల కోట కింద పేరు తొలగించామని ఎంపీడీఓ తెలిపారు. నాలుగు నెలల పాటు పొందిన పింఛన్ డబ్బులను రికవరీ చేస్తామన్నారు. వివరాలను పూర్తిగా పరిశీలించి భూమి ఎక్కువగా ఉంటే పాత పింఛన్ కూడా తొలగిస్తామన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే రెండు పింఛన్లు రద్దు చేస్తామని హెచ్చరించారు.

హైనా దాడిలో గేదె దూడ మృతి

ధన్వాడ: హైనా దాడిలో గేదెదూడ మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చుక్కనర్సిములు తన పోలం వద్ద ఉన్న పాకలో సోమవారం రాత్రి సమయంలో దూడలను కట్టేసి వచ్చాడు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా ఓ గేదెదూడపై హైనాదాడి చేయడంతో మృతి చెందినట్లు గుర్తించాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని నర్సిములు కోరారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మాగనూర్: మండల కేంద్రంలోని ప్యాటీశ్వరలయంలో కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాగనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్, శివ దీక్ష మండలి శివస్వాముల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివస్వాములు రాహుల్,మారెప్ప, తిమ్మప్ప, తాయప్ప, గోపి, నారాయణ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ఫీజ్ ఎంజెల్స్ స్కూల్‌లో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ గోవర్ధన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకుంటారని తెలిపారు. అనంతరం సర్పంచ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, మల్లేష్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శివభక్తులు

రైతులకు కాడెద్దుల అందజేత



పగిడిమారి శివారులో రైతులకు కాడెద్దులను అందిస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని పగిడిమారి సమీపంలోని వీరబసవన్న గోశాల నుంచి నిరుపేద రైతులకు కాడెద్దులను మంగళవారం అందించారు. బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకోబ మాట్లాడుతూ పేరపల్ల గ్రామానికి చెందిన కనకప్ప, లక్ష్మన్‌లకు కాడెద్దులను అందించామన్నారు. హైదరాబాద్‌లోని మాతృస్తీ గోశాల నిర్వాహకులు శైలజ, మురళీధర్ శర్మ హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో కాడెద్దులను తీసుకువచ్చి నిరుపేద కుంటుంబాలకు అందించడం సంతోషకరం అని అన్నారు. రైతుక్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. బీకేఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలోని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రవణ్, మైపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వినయ్‌కుమార్, అచ్చుతానంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంపాదనపై విచారణ జరపాలి

మరికల్: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులు గత కొన్ని రోజుల నుంచి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని అధికారులు విచారలణ చేపట్టాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ అన్నారు. మరికల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రభుత్వ ఆస్తులను, భూములను, అక్రమించుకోవడమే కాకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఇబ్రహీంపట్నం బీఎస్పీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేష్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామకమిటీ ఎన్నిక పత్రాన్ని ఇస్తున్న శ్రీనివాస్

రెవెన్యూ సదస్సులో 56 దరఖాస్తులు



చేగుంటలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న తహసీల్దార్

కృష్ణా: మండలంలోని చేగుంట గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ సురేష్ తెలిపారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో ఆర్‌ఐ అమర్‌నాథ్‌రెడ్డి, డీటీ మధన్‌మోహన్‌రెడ్డి, సర్వేయర్ మల్లేష్‌లతో పాటూ సర్పంచ్ శివప్ప, ఎంపీటీసీ శారద నాగప్పలు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై గరంగరం

- సర్వసభ్య సమావేశంలో ప్రశ్నలు సంధించిన సభ్యులు

దామరగిద్ద: మండలంలో గత మూడు నెలలుగా జరిగిన ప్రగతి పై మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం వివిధ శాఖల అధికారుల తీరును సభ్యులు ప్రశ్నించారు. ఎంపీపీ నర్సప్ప అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో తొలుత వ్యవసాయ, ఆరోగ్య విద్యాశాఖ, పౌరసరఫరాల అధికారులు మాట్లాడారు. నివేదికలను చదివి వినిపించారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు డబ్బులను బ్యాంకులో జప్తు చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకురాగా ఆర్థికమంత్రి డబ్బులను రైతులకు ఇవ్వాలని ఆదేశించిన విషయాన్ని తెలియజేశారు. సజనపూర్ సర్పంచ్ కన్నప్ప రేషన్ బియ్యం పంపిణీలో మోసంపై అధికారులు స్పందించడం లేదన్నారు. గడిమున్కన్‌పల్లి సర్పంచ్ సుభాష్ క్రీడాప్రాంగణం నిర్మాణాల్లో పెట్టిన ఖర్చులకు, బిల్లులకు పొంతన లేదన్నారు. విఠలపూర్ తదితర గ్రామాల్లో బ్రోకన్ పోల్స్, కొత్త కాలనీకి అదనపు విద్యుత్ స్తంభాలకు సమాకూర్చడం లేదని, సబ్‌స్టేషన్ నిర్మాణం పై అధికారులు చొరవ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పీఆర్ ఏఈ నర్సింగ్‌రావ్ రోడ్ల మంజూరు చేపట్టిన పనులను వివరించగా ఉల్లిగుండం రోడ్డుకు మరమ్మతులు చేయించాలని మరమత్తులు చేయించాలని సర్పంచ్ కిష్టారెడ్డి, ఎంపీటీసీ కిషన్‌రావ్‌లు కోరారు. అంగన్‌వాడి కేంద్రాల్లో మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలని జెడ్పీటీసీ లావణ్య ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌కు సంతాపం తెలపకపోవడం పై పలువురు చర్చించుకున్నారు. సమావేశంలో ఎంపీపీ, నర్సప్ప, జెడ్పీటీసీ లావణ్య, ఎంపీడీఓ శశికళ, విండో అధ్యక్షుడు ఈదప్ప, ఎంపీఈఓ రమన్న వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

హెచ్‌ఎంపై చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

మక్తల్ : కొత్తగార్లపల్లి ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ శ్రీకోయ హర్ష మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసులు ఆ సమయంలో లేకపోవడంతో ఎంఈఓ వెంకటయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఉపాధ్యాయుడు పాఠశాలకు సక్రమంగా రావడంలేదని, మధ్యాహ్నభోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థులు కలెక్టర్‌కు తెలియజేశారు. కాగా ఎంఈఓ వెంకటయ్య, హెచ్‌ఎం శ్రీనివాసులు చర్యలు తీకుంటామని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు తాగునీటి సమస్యను తీర్చాలని కలెక్టర్‌ను కోరారు. కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులతో ముఖాముఖి

నారాయణపేట రూరల్ : జీవితంలో స్థిరపడటానికి, తమ లక్ష్యాలను సాధించుకోవాలంటే టెన్త్ తర్వాత ఎటువైపు ప్రయాణించాలో అనే అంశంపై జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. ఎస్‌వీపీ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రెడ్యానాయక్, రమేష్‌లు మాట్లాడారు. కోర్సులు, ఉద్యోగ అవకాశాలు తెలియజేశారు. వివరాలతో కూడిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సత్యనారాయణ, డీఎస్‌ఓ భానుప్రకాష్, సైన్స్ ఫోరం అధ్యక్షులు కనకప్ప, మధుసూధన్, నిర్మల, శిరీష పాల్గొన్నారు.

పనులపై నిర్లక్ష్యం వద్దు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనంను బుధవారం ప్రారంభించనుండగా పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడంతో అధికారులపై మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాన్పుల కోసం ఆస్పత్రికి ఒక కంటైనర్‌ను ఏర్పాటు చేయగా అది కాస్తా భూమిలోకి కూరుకుపోవడంను గమనించిన ఎమ్మెల్యే వెంటనే దానిని సరి చేయాలని గ్రామ సర్పంచ్ రాజును ఆదేశించారు. ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఈఈ జైపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి వెంకటరమణ, నాయకులు మధుసుస్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, శ్రీనివాసులు, కాంట్రాక్టర్ రాములు, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్షీరలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కృష్ణా: మండల కేంద్రంలోని శ్రీ క్షీర లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం స్వామికి అలంకారం, అభిషేకం, మహాపూజ, సాయంత్రం హిందుపూర్ గ్రామానికి చెందిన వెంకన్నగౌడ ఇంటి నుంచి స్వామివారి కలశాన్ని పల్లకీలో ఊరేగింపుగా తీసుకురానున్నారు. 14 న ఉదయం ఉత్సవ విగ్రహాలను కృష్ణానదిలో స్నానానికి తీసుకెళ్లడం, అనంతరం ఈశ్వరయ్యస్వామి వైదికత్వంలో మహాపూజ, సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్షేత్రపీఠాధిపతి శ్రీ వృషభ లింగేశ్వర మహాస్వామి తెలిపారు.

పోస్టర్ విడుదల

కోస్గి: ఈ నెల 13,14 తేదిల్లో జరిగే యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివరాములు సూచించారు. మంగళవారం బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, మండల ప్రతినిధులు రాములు, మహేష్ పాల్గొన్నారు.